




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 01 నవంబర్ 2025


# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని సిసిఐ అధికారులను కోరారు. శుక్రవారం మంత్రి మండల పరిధిలోని మేలసంగం లోని కాటన్ మిల్ కార్పొరేషన్ అఫ్ ఇండియా అద్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సిసిఐ ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని సిసిఐ అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని సిసిఐ అధికారులు కోరారు .

మిగతా 2 లో..

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి.**
**కలెక్టరేట్ కార్యాలయము నుండి ఐబీ వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2కే రన్.**
**పాల్గొన్న ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివాస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ %-% 2కే రన్" ను ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయము నుండి ఐబీ వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ -సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ గారి పోరాట పఠిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారు,

మిగతా 2 లో..

# అభివృద్ధితో కొండాపూర్ కొత్త రూపం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వేగవంతమైన పురోగతి నర్సింహారెడ్డి కృషికి ఫలితాలు**

**సర్వతోముఖ అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న మండల కేంద్రం**



మిగతా 2 లో..

## విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**మునిపల్లి మేజర్ న్యూస్:**

**పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.**



ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం. మునిపల్లి మండలం ,కంకోల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మనబడి కార్యక్రమంలో నిర్మించిన మధ్యాహ్న భోజన పథకం, షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ /మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మి..

**కార్తీక గౌడ్ శ్రీమంతం కానుక...**
**దుబ్బాక నియోజకవర్గంలో 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు..**
**కార్తిక ఫౌండేషన్ టీమ్ ద్వారా చీర సారేలతో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ..**

**దుబ్బాక మేజర్ న్యూస్:**

మా ఇంటి మహాలక్ష్మిదకార్తీక శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన వరద అర్చన గర్భిణి స్త్రీకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం



మిగతా 2 లో..

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ

(మొదటి పేజీ తరువాయి..)

వల్లభాయ్ పటేల్ గారు రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ గారు ఆయనకు "సర్దార్" బిరుదును ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపటిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్. దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ు- దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ, ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం గుజరాత్ లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 182 మీటర్ల విగ్రహాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ 2కె రన్ లో సంగారెడ్డి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయవంతం చేయడం జరిగింది.



# అభివృద్ధితో కొండాపూర్ కొత్త రూపం

**కొండాపూర్ మేజర్ న్యూస్**





కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 22 నెలల్లో కొండాపూర్ మండల కేంద్రం రూపురేఖలు మారిపోయాయి. ఒకప్పుడు సాధారణ గ్రామంగా ఉన్న కొండాపూర్, ఇప్పుడు అభివృద్ధి మోడల్‌గా పరిణమిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నీ ఇక్కడే నిర్వహించబడడం విశేషం. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తరచుగా పర్యటించడం వల్ల గ్రామం సర్వతోముఖ అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. అభివృద్ధి పనులతో మండల కేంద్రం ప్రకాశిస్తోందిగ్రామంలోని ప్రధాన రహదారులన్నీ సీసీ రోడ్లుగా రూపాంతరం చెందాయి. కొత్త డ్రైనేజీ వ్యవస్థలు ఏర్పాటు కాగా, ప్రభుత్వ భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'భూభారతి' కార్యక్రమం కొండాపూర్‌లో విజయవంతంగా అమలు కావడంతో, భూ వివాదాల పరిష్కారం వేగవంతమైంది. నర్సింహారెడ్డి నిరంతర కృషి ఫలితమే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సన్నిహితుడు, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి తన సొంత గ్రామ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో ప్రభుత్వ అధిష్ఠానాన్ని తరచుగా కలుస్తూ, అధికారులతో సమన్వయం సాధించి గ్రామానికి అవసరమైన పనులు వేగంగా పూర్తిచేస్తున్నారు.

**ఏకతతో ఎదుగుతున్న గ్రామం ప్రజలే బలం**

గ్రామాభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ చేయూతనిస్తున్నారు. యువత, మహిళలు, రైతులు కలిసి సక్రమంగా భాగస్వామ్యమవుతున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉండడం, రెండు సార్లు ఎంపీటీసీగా కాంగ్రెస్ విజయం సాధించడం గ్రామాన్ని కాంగ్రెస్ బలమైన కంచుకోటగా నిలబెట్టాయి. మరోసారి ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు గ్రామ కాంగ్రెస్ నేతలు, యువత ఉత్సాహంగా కసరత్తు చేస్తున్నారు.

**మండలానికి ఆదర్శంగా మారిన కొండాపూర్**

ఇన్నాళ్లకు అభివృద్ధి పునాదులు పటిష్ఠమవుతున్న కొండాపూర్, ఇప్పుడు మండలంలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. సౌకర్యాలు, సంక్షేమం, ప్రజా భాగస్వామ్యంతో ఈ గ్రామం తెలంగాణలో అభివృద్ధి స్ఫూర్తిగా అవతరిస్తోంది.



## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)



గత వర్షాకాలం (2024-25) లో 3 లక్షల 80 వేల క్వింటాల్ల పత్తిని కోనుగోలు చేసి రైతులకు రూ. 280 కోట్లు చెల్లించామని సిసిఐ అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహాకు వివరించారు. పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సిసిఐ సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్, జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మి..

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని. తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందన్నారు కార్తీక శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ దుబ్బాక మున్సిపాలిటీ ఏడో వార్డ్ ధర్మాజీపేట పరిధికి చెందిన దివిటి కవిత, గడుగు కల్పణ, గడుగు,చామంతి,వెలది శిరీష,గడుగు స్వర్ణలత గర్భిణి స్త్రీలకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరిగిందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దివిటీ కనకయ్య,గడుగు రాజయ్య, బండ శ్రీను, దుబ్బాక సతీష్ గౌడ్, కృష్ణారెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గుళ్ళ పుష్ప బాగులు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో..తెలంగాణా ఆదర్శ పాఠశాల లచ్చపేట విద్యార్థులకు తృతీయ స్థానం..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



శుక్రవారం రోజున రాష్ట్రపతి నిలయం- హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో తెలంగాణా ఆదర్శ పాఠశాల లచ్చపేట విద్యార్థులు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 పాఠశాలలు, కళాశాలలు పాల్గొన్న ఈ పోటీలో ఫైనల్ విభాగానికి చేరుకొని మూడవ స్థానం పొందిన ఏకైక ప్రభుత్వ పాఠశాల తెలంగాణ ఆదర్శ పాఠశాల లచ్చపేట. పోటీల అనంతరం మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ, రాష్ట్రపతి నిలయం అధికారి డాక్టర్. రజిని ప్రియ తృతీయ స్థానంలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులు వర్షిత శివ్య స్ఫూర్తి నానేష్ అశ్వంత్ లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ రాదారి నాగరాజు బహుమతి పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# దేశ రైతులకు, పేదలకు బ్యాంక్ లను చేరువ చేసిన గొప్ప లీడర్ ఇందిరా గాంధీ




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

..... ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జగ్గారెడ్డిఇందిరా గాంధీ గారు దేశ ప్రజల కోసం తూటాలకు బలైన రోజు ఇది. బ్యాంక్ లను ప్రజల బ్యాంక్ గా మార్చింది ఇందిరా గాంధీ రైతులకు, పేదలకు బ్యాంక్ లను చేరువగా చేసింది ఇందిరా గాంధీ బ్యాంక్ లను జాతీయం చేసి బ్యాంక్ లను జాతీయ ఆస్తులుగా మార్చింది బ్యాంక్ లను జాతీయం చేయడం వల్ల నే గ్రామీణ స్థాయిలో బ్యాంక్ ల సేవలు సాధ్యం అయ్యాయి ల్యాండ్ సీలింగ్ చట్టం తెచ్చి దేశం లో భూమి లేని పేదలకు భూములు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ ఇంటి స్థలం లేని పేదలకు ఇందిరమ్మ జాగా లు ఇచ్చిన విషయాన్ని ఇప్పటికీ దేశ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు

ఇందిరా గాంధీ చనిపోయిన రోజు దేశం మొత్తం చీకటి ఆయిపోయింది ఇందిరా గాంధీ హత్య చేయబడ్డ రోజు, సోనియా గాంధీ ఆమె తో పాటు ఉన్నారు రక్తపు మడుగులో ఉన్న ఇందిరాగాంధీ గాంధీ పక్కన ఆరోజు సోనియా గాంధీ ఉన్నారు.

బలై పోతానని తెలిసి కటినమైన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరా గాంధీ సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల కుటుంబానిధి త్యాగాల చరిత్ర ఆ కుటుంబం త్యాగాలు చేసిన సమయం లో మోడీ, అమిత్ షా, కేసీఆర్ లాంటి వాళ్ళంతా ఎక్కడున్నారు?? ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల కుటుంబాని ది ఒక చరిత్ర ఆరోజు ప్రతిపక్ష నేతగా ఉన్న వాజ్ పెయి సైతం ఇందిరా గాంధీ ని అపరఖాలికగా కొనియాడారు.

# ప్రజాసేవలో స్ఫూర్తి అనంతరెడ్డి

**అభిమాని గ్రామానికి ఐమాక్స్ లైట్లు**

**అభిమాని విష్ణువర్ధన్ చారి స్వచ్ఛందంగా రూ.1.50 లక్షలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

బీఆర్ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానీ గ్రామాన్ని వెలుగులతో ముస్తాబు చేశారు. గుంతపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ చారి తన సొంత నిధులతో గ్రామంలోని ఐమాక్స్ స్తంభాలపై కొత్త లైట్లు ఏర్పాటు చేశారు.గ్రామం మొత్తం మెరిసిపోవాలనే ఉద్దేశంతో ఆయన సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో ఐమాక్స్ లైట్లు అమర్చించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ చారి మాట్లాడుతూ"అనంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. గ్రామం మొత్తం వెలుగులతో నిండిపోవడం నాకు ఆనందంగా ఉంది," అన్నారు.గ్రామస్థులు మాట్లాడుతూ"మన గ్రామం మొత్తం వెలుగులతో మెరిసిపోతోంది. ఇలాంటి యువ నాయకులు, వారి అభిమానులు ప్రజా సేవలో ముందుకు రావడం ఆదర్శనీయం," అని అభిప్రాయపడ్డారు.



# రన్ ఫర్ యూనిట్ డే ,ప్రారంభించిన ఎస్సై

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఎస్సై లవ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో ఏక్తా దీవస్ ,రన్ ఫర్ యూనిట్ డే, టూ కే రన్ ,నిర్వహించినారు. సర్దార్ వల్లభాయి పాటిల్ 1 50,వ జన్మదిన సందర్భంగా! దేశ ఐక్యత, ప్రాంత భేదము, కులమత బేధము, భాషా బేధము లేకుండా, భారతీయులం అందరం ఒకటే. అందరికీ మాత భారత మాత. అనే భావన కలిగి ఉండాలని, ఏక్తా దివస్ జరుపుకుంటున్నాము. దేశ సమైక్యత కోసం వల్లభ భాయి పాటిల్ ఎంతో కృషి చేశారని ఎస్సై లవ కుమార్ అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ! దేశ సమగ్రత కోసం ప్రతి మనిషి కృషి చేయాలని, పటేల్ ఆశయాలను భావితరాలకు అందిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బొల్లారంలో భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు




**జిన్నారం మేజర్ న్యూస్:**

భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను బొల్లారంలో ఘనంగా నిర్వహించారు.బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక బాలాజీ నగర్ వాసుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు.ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదోడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు.భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా భాద్యతలు స్వీకరించినా మహిళా ఇందిరాగాంధి అని గుర్తు చేసారు.ఇందిరాగాంధీ ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారతదేశ ప్రధానిమంత్రిగా రెండుసార్లు భాద్యతలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలోగంగాధర్,రాంప్రసాద్, రఘు,శ్రీహరి, రమేష్, రతలు, సతీష్, సందీప్ రెడ్డి, ప్రభు,సమీర్, చెందనం, కుందనం, రాజు, రమణ, శివ రెడ్డి, భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏక్తా దివస్ పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 2కే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, సీఐ ఎం.రవీందర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు కిలోమీటర్ల వరకు మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు యువకులు, విద్యార్థులు ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ... జాతి గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని కొనియాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, అఖిలపక్ష నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, వి. ప్రవీణ్ రెడ్డి, బి. జయపాల్ రెడ్డి, ఇమ్రాన్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆలీ, మహేందర్ రెడ్డి, వినోద్, యువకులు, నాయకులు నవీన్, అశోక్, సురేష్, విద్యార్థులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

**జిన్నారం మున్సిపాలిటీలో....**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా అధికారులు సిబ్బంది నాయకులు యువకులు రెండు కిలోమీటర్ల మేరకు రన్ ర్యాలీ నిర్వహించారు. జాతి ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని అధికారులు నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సిఐ పి. రమణారెడ్డి ,ఎస్సై హనుమంతు, కమిషనర్ సిహెచ్. తిరుపతి, అధికారులు , సిబ్బంది , నాయకులు యువకులు, పాల్గొన్నారు.



# విద్య ప్రగతికి మరో మైలురాయి...

## వ్రిహ పాఠశాల నూతన బ్రాంచ్ ప్రారంభం...

## విద్య విప్లవంలో ముందడుగు... వ్రిహ పాఠశాల నూతన బ్రాంచ్ ఆవిష్కరణ...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారి నర్రెగూడెం చౌరస్తాలో శుక్రవారం పాఠశాల చైర్మన్ విజయ్ కృష్ణ వ్రిహ పాఠశాల నూతన బ్రాంచ్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా వ్రిహ పాఠశాల చైర్మన్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. ఆధునిక సదుపాయాలతో నూతన పాఠశాల ప్రారంభం అయింది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి అద్భుత వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు స్మార్ట్ క్లాస్ రూమ్స్ ల్యాబ్ ఫెసిలిటీస్ మరియు లైబ్రరీ తో విద్యార్థులకు సమగ్ర వాతావరణం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. పిల్లల మానసిక శారీరిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు. అభ్యాసానికి మరో అవకాశం వ్రీహ పాఠశాల కొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా మహిళలచే సామూహిక దీపారాధన



**కొండపాక మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ఆనంద నిలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని అష్టాదశ శక్తిపీఠంలో కార్తీక మాసం సందర్భంగా జ్యోత్స్న ఆధ్వర్యంలో 300 మంది మహిళా మణులచే కల్యానార్థం సాహమూహిక దీప వర్ణ పూజ ఘనంగా నిర్వహించారు అష్టాదశ శక్తిపీఠమైన కొండపాక ఆనంద నిలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఏమనగా నూతన గృహ ప్రవేశం చేసుకొని సమయంలో ఇంట్లో 9సార్లు మనీ దీప వర్ణ పారాయణం చేస్తే వారి వారి ఇల్లు సుఖ సంతోషాలతో ఉంటుందని అమ్మవారు నవశక్తి స్వరూప పీనిగా కాపాడుతుందని ఇత్యాసమని పండితులు చెప్పారు ఇలాంటి పూజా కార్యక్రమం ఆనంద నిలయం జరగడం సహజంగా ఉంటాయని అందులో ఈరోజు మన ఆనందనిల క్షేత్రంలో అష్టాదశ శక్తి పీఠంలో జరగడం మన ప్రాంతానికి ఎంతో సుధీనంగా భావించాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 300 మంది మహిళలు వారి సంతోషాన్ని విడిపించారు 18 శక్తి స్వరూపునీయులైన అమ్మవార్లకు చీరలు సమర్పించి 18 సుకన్యలకు పసుపు కార్యక్రమం నిర్వహించారు ఇలాంటి పెద్ద కార్యక్రమాలు చేయడము దేశానికి కాకుండా మన ప్రాంతానికి కుటుంబాలకు ఎంతో మంచి చేకూరుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో 33 పావడాలు 33 చిట్టి క్లాసులు 33 గవ్వలు 33 నల్లపూసలు 33 ముత్యాలు 33 గురిగింజలు 33 గోమతి చక్రాలు 33 తామర గింజలు 33 పచ్చళ్ళు 33 క్యాంపులు జాకిడి పట్టాలు పూజా సామాగ్రి అమ్మవారి పూజలు పెట్టి తొమ్మిది సార్లు అమ్మవారికి పారాయణం చేసి వారి కుటుంబ సభ్యుల ప్రాంతాన్ని దేశాన్ని సుభిక్షంగా ఉంచాలని సంకల్పం చేశారు ఇలాంటి పూజలు ఎన్నో జన్మల చేసుకున్న సుకృతమని వారు కొనియాడారు ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నల్లగొండ జనగాం హైదరాబాద్ మెదక్ సిద్దిపేట్ కరీంనగర్ వివిధ ప్రాంతాల నుండి భారీగా మహిళలు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం నాడు సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ నుండి శంభు లింగేశ్వర ఆలయం వరకు అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు రెండు కిలోమీటర్ల పరుగు పందెంను భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సదాశివపేట పోలీసు రన్ ఫర్ యూనిట్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా విద్యార్థుల తో పాటు పోలీస్ సిబ్బంది రన్ ఫర్ యూనిట్ లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్ సి ని జిల్లా వైద్యాధికారి

**మేజర్ న్యూస్,నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై స్థానిక వైద్యాధికారి డాక్టర్ సరితను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారామెడికల్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సకాలంలో గర్భవతుల నమోదు తో పాటు పిల్లలకు సమయాను కూలంగా వ్యాధి నిరోధక టీకాలు అందేలా చూడాలన్నారు. విధుల పట్ల చేస్తే సహించేది లేదన్నారు. గత రెండు మూడు రోజులుగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అందుబాటులో ఉంది వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపైనే ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా ఏఎన్ఎంలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల వారిగా ఏఎన్ఎం లకు ఇచ్చిన టార్గెట్లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. అనంతపురం ల్యాబ్ ,ఫార్మసిస్ట్ గదలను పరిశీలించారు. రిజిస్టర్ పరిశీలించి మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు.. డిఎంహెచ్ఓ వెంట డాక్టర్ సరిత ,డాక్టర్ ఉదయ్ కుమార్ హెచ్ ఇ ఓ స్వామి తదితరులు ఉన్నారు



# పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

పేదింటి వివాహానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో పుస్తే మట్టెలను అందజేసినట్లు స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఆయన ఇంటిలో రూరల్ మండలం రావూరుకుల గ్రామానికి చెందిన కొమ్ము భవాని కనకయ్య ల కూతురు దివ్య శ్రీ వివాహానికి ఆయన పూస్తే మట్టెలు, గాజులను అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అనేక పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డలకు పూస్తే ,మట్టెలు, చీర, గాజులు అందజేయడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్ బ్రహ్మం కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ కవిత రవీందర్, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీధర్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోల్గం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ.కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**
శుక్రవారం రోజున ఉదయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ.కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. పోతరెడ్డిపేట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలను చైర్మన్ వెంకటయ్య జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తో పాటు కలిసి సందర్శించారు.విద్యార్థులకు నాణ్యత గల భోజనం అందిస్తున్నా లేదా అని ప్రత్యక్షంగా చూసారు.అనంతరం ఆయా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు మౌలిక వసతులు ఇతర సదుపాయాలు లేవని చైర్మన్ వెంకటయ్య, జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలకు పరిష్కారం కలిపిస్తామని అన్నారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య కు జిల్లా విద్యాధికారి,మండల విద్యాధికారి లకు పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి దోమకొండ అంజా గౌడ్,దుబ్బాక మాజీ ఏఎంసి చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ,చంద్ర సాగర్,బాలా గౌడ్,దయాకర్ రెడ్డి,సాయి,నవీన్,మహేంద గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణ కోసం సమయం కేటాయించాలి

**సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:**



ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని, వీలు దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటివి చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని రూరల్ ఎస్సై రాజేష్ తెలిపారు. శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కె రన్ ను నారాయణరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్య పరిరక్షణకు సమతుల్యమైన ఆహారాన్ని స్వీకరించాలని తెలిపారు. పోలీసులు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి.

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కె రన్ ను శుక్రవారం రోజున నిర్వహించారు.ముస్తాబాద్ చౌరస్తా వద్ద స్థానిక ఏసిపి రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రన్ కొనసాగింది.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రన్ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ మరియు వాకర్స్ యువకులు, జర్నలిస్టులు, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా స్విమ్మింగ్ సైక్లింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదైనా సాధించగలడని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు సమతుల్యమైన ఆహారాన్ని స్వీకరించాలని తెలిపారు.పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్ విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, సిద్దిపేట రన్నర్స్ మరియు వాకర్స్ పట్టణ యువకులు, జర్నలిస్టులు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి.......

## పోలీస్ కమిషనర్.....విజయ్ కుమార్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

పదవీ విరమణ పొందిన లక్కరసు బాలకృష్ణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కు శుక్రవారం రోజున కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని తెలిపారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని అన్నారు. పదవి విరమణ చేసిన వారు కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, బాలకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, మద్దూర్ టౌన్ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హాలీ, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు నీరటి కిషోర్, ముంతాజ్, ఫసి, కనకయ్య, ఒగ్గు రవి, బియ్య ఉమేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ ఎర్రబచ్చుల శ్రీకాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ మల్లం ఐలయ్య మాజీ సర్పంచ్ కనకయ్య మధు రాజు కిషన్ యాదగిరి స్వామి మల్లేశం లు హైదరాబాద్ కోకాపేటలో హరీష్ రావు నివాసానికి చేరుకొని హరీష్ రావును పరామర్శించారు.తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**
తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు సామాజిక శాస్త్ర విభాగాలు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహకారముతో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను నిర్వహించడము జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా విద్యార్థులతో దేశములో జాతీయ సమైక్యతను పెంపొందించడంలో తాము భాగస్వాములము అవుతామని ఏకతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. అనంతరం విద్యార్థులలో మానసిక సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం జాతీయ సమైక్యత పై విద్యార్థిలు నాటికను ప్రదర్శించి తాము అందరము భారతీయులమని, సమైక్య జీవనాన్ని కొనసాగిస్తామని సమాచారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసింబేగు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రము తర్వాత 565 సంస్థానాలను భారత సమైక్యలో విలీనం చేసిన సమైక్యతవాది మరియు మానవతావాది అని తెలిపినారు. పటేల్ భారత దేశ ఉక్కుమనిషిగా భావించబడి ,అనేక పదవులను అధిష్టించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత సమాఖ్యలో విలీనం చేసిన ఘనత అతనిదని, నేటి యువత సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు సాగి జాతి నిర్మాణములో భాగస్వాములు కావాలని, జాతీయ సమైక్యతో పాటు అంతర్జాతీయ సమైక్యత భాగంలో భారతీయ యువత ముందు ఉండాలని తెలిపినారు. అనంతరం వక్తృత్వ, వ్యాసరచన మరియు నాటిక పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ జోష్ణ, డాక్టర్ మిథున్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని, సామాజిక శాస్త్ర విభాగాల అధ్యాపకులు, ఇతర విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యానికి ప్రత్యేకగా టు కే రన్ కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే...

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా టు కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా పటాన్ చేరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన టు కే రన్ ను ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో దేశభక్తి ఐక్యత సందేశం తో రన్ ఫర్ యూనిటీ ప్రారంభించడం చాలా సంతోషం అని ఆయన తెలిపారు. ఐక్యత దినోత్సవం సందర్భంగా టు కే రన్ లో విద్యార్థులు క్రీడాకారులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ రన్ ఫర్ యూనిటీ నిర్వహించబడిందని ఆయన అన్నారు..దేశాభిమానం ఏకత్వం కోసం ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..దేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు..సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సిఐ వినాయక రెడ్డి, విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ ,వివిధ సంఘాల అధ్యక్షులు ,ఉపాధ్యాయులు, పట్టణ పుర ప్రముఖులు, విద్యార్థులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..




# కాకతీయ నగర్ కాలనీలో ప్రకటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న డ్రైనేజీ సమస్య పూర్తి అయి,రోడ్ అంత అస్తవ్యస్తంగా తయారైంది అని స్థానిక కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చెయ్యడంతో సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులతో ప్రతిపాదన చేయించి,జోనల్ కమిషనర్ మాట్లాడి సీసీ రోడ్ సమస్యను పరిష్కరించాలి అని కోరి నిధులు మంజూరు చెయ్యమని కోరగా వెంటనే నిధులు మంజూరు చెయ్యగా, కాంట్రాక్టర్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో,కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్ వెయ్యాల్సిన ప్రదేశాల్లో పర్యటించిన కార్పొరేటర్.త్వరగా పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని కార్పొరేటర్ గారు కాంట్రాక్టర్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించడం జరిగింది.అలాగే కాకతీయ నగర్ సొసైటీ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న థీమ్ పార్క్ పనులను కూడా పరిశీలించిన కార్పొరేటర్ గారు.వారితో డీఈ కృష్ణవేణి,ప్రభాకర్ రెడ్డి,నరేంద్ర బాబు,రాములు,రమేష్,ఉమాశంకర్ రెడ్డి,వెంకట్ రావు,రవితేజ,అంజద్,అమలేశ్వర రావు,కృష్ణ రెడ్డి,అన్ఎస్ రెడ్డి తదితరులు.



# రన్ ఫర్ యూనిటీ 2కె రన్

**అందోల్ మేజర్ న్యూస్:**
భారతదేశ ఐక్యతకు ప్రతీక, ఉక్కుమనిషి మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా జోగిపేట పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంగుపేట వద్ద నుంచి 2కె రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జోగిపేట సీఐ అనిల్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం స్థానిక స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎస్సై పాండు, మండల స్థానిక యువత, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రాయికోడ్ లో శివశక్తి కమిటీ సమావేశం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం నాడు కమిటీ తొలి సమావేశం స్థానిక రాయికోడ్ లో చేయడం జరిగినది శివశక్తి మండల అధ్యక్షులు ఎన్ గణేష్ అధ్యక్షతన మరియు ఉపాధ్యక్షుడు తుకారం గారు మరియు ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు ప్రత్యేక ఆహ్వానితులుగావచ్చి ప్రతి గ్రామంలో 50 నుండి 100 మంది ప్రాథమిక సభ్యులను జాయిన్ చేయాలని ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం జరిగేలా చూడాలని హిందువులందరినీ చైతన్య పరచాలని తీర్మానాలు చేశారు సంగమేశ్వర పాటిల్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలను కొనియాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా దేశానికి ఎన్నో సంస్కరణ తెచ్చినటువంటి గొప్ప మహా నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. పంచవర్ష ప్రణాళిక తీసుకువచ్చి గరీబి హటావో రోటి కపడ ఔర్ మకాన్ అంటూ నినదించిన గొప్ప నాయకురాలని తెలిపారు. భూమి లేని నిరుపేదలందరికీ ప్రభుత్వ సీలింగ్ భూముల పట్టాలు ఇప్పించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు మరువ లేనివని పొగిడారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప మహా నాయకురాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాటినుండి నేటి వరకు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. నిరుపేదలందరికీ ఇల్లు కట్టించి పట్టాలు ఇప్పించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప మహా నాయకురాలు ఇందిరా గాంధీ అని ఆమె లేని లోటు నేటికీ కనబడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో బూరుగు పల్లి పెద్ద యాదగిరి, బూరుగు పల్లి గ్రామ అధ్యక్షుడు విజయ్ కృష్ణ గోపి కృష్ణ, నంగునూరు మండల వాహబ్ ,పట్టణ మహిళా నాయకురాలు బిజాని గయాసిద్దీన్ ,నాయకులు సందీప్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు



**గజ్వేల్ మేజర్ న్యూస్.....**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం జూబ్లిహిల్స్ రహమత్ నగర్, అంజయ్య కాలనీలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఏ ఎం సి చైర్మన్ నరేందర్ రెడ్డి,గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,సి సి ఐ పత్తి కొనుగోలు కమిటీ సభ్యుడు చిట్కుల శివారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత కరెంటు సన్న బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు ఉన్నారని, నవీన్ యాదవ్ ప్రజల మనిషిని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు నవీన్ యాదవ్ కు అఖండ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ %వ%కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్, డప్పు గణేష్,స్థానిక నాయకులు,శివకుమార్, జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**మద్దూరు/మేజర్ న్యూస్....**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ జాతీయ సమైక్యత గొప్పతనాన్ని స్వాతంత్ర అనంతరం 565 సంస్థానాలలో 562 స్వచ్ఛందంగా విలీనం కాగా జమ్ము కాశ్మీర్ హైదరాబాద్ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటల పరిశీలన

**మద్దూరు/మేజర్ న్యూస్....**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో నేలకొరిగిన వరి పంటలను పరిశీలించినట్లు తెలిపారు. వర్షాల కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 50 నుండి 60 ఎకరాల వరి పంటలు నష్టం వాటిల్లిందని తెలిపారు. వరి పొలాలలో నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటికి పంపించాలని సూచించారు. నేలకొరిగిన వరి పంటలను కట్టలుగా కట్టుకోవాలని సూచించారు. ఐకెపి,పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం పై టార్పాలిన్ కవర్లు కప్పి ధాన్యాన్ని భద్రపరచుకోవాలని సూచించారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ఏఈఓ రాజు, ఏ ఈ ఓ అనూష, రైతు దాసరి పద్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతను చాటేందుకు రన్ ఫర్ యూనిటీ

**జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంత్**

న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ : దేశ, సమైక్యత, సమగ్రతల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంత్ , హద్నూర్ ఎస్ఐ సుజిత్ లు అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన న్యాల్కల్ లో రన్ ఫర్ యూనిటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ఔ%సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐక్యత దినోత్సవంగా నిర్వహించుకుంటామని, దేశానికి దిశ, నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయుడన్నారు. అంతకు ముందు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం దేశం కోసం మనం నిర్వర్తించాల్సిన బాధ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్, హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్లు సిద్దిలింగయ్యస్వామి, జగనాథ్ రెడ్డి, ఎంఈఓ మారుతి రాథోడ్, ఆర్ ఐ శామ్ రావు, న్యాల్కల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.





# రూ. 10 లక్షల హషీష్ అయిల్ పట్టివేత

**విశాఖ ఏజెన్సీ నుంచి హైదరాబాద్ కు తరలింపు.**
**సంగారెడ్డి శంకరపల్లి కంది ప్రాంతంలో పట్టివేత.**
**నిందితుడిపై గతంలో భారీగా కేసులు.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి నుంచి తయారు చేయబడిన రూ. 10 లక్షల విలువ చేసే 964 గ్రాముల హాషీష్ అయిల్అక్రమంగాహైదరాబాద్కు తరలిస్తున్న సమయంలో శుక్రవారం సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెట్ టీమ్ పట్టుకున్నారు.గంజాయి, డ్రగ్స్, హషీష్ అయిల్ లాంటి మాదక ద్రవ్యాలను రవాణ చేస్తున్న పలుమార్లు ఎక్సైజ్, పోలీసులకు పట్టుబడిన ఘటనలు హైదరాబాద్ కాటేదాన్ బృందవన్‌కాలనీకి చెందిన అనిల్‌కుమార్ యాదవ్‌పై ఉన్నాయి.ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ మళ్లీ విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రవాణ చేస్తున్న అనిల్ కుమార్‌ను సంగారెడ్డి ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ పట్టుకున్నారని మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరికిషన్ తెలిపారు.విశాఖ ఏజెన్సీ నుంచి హషీష్ అయిల్ హైదరాబాద్‌కు రవాణ అవుతుందనే పక్కా సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ టీమ్ అక్షయ పౌండేషన్ కంది ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు.కంది నుంచి శంకర్‌పల్లికి వెళ్లె రహదారిలో తనిఖీల్లో హషీష్ అయిల్‌ను పట్టుకున్నారు.నిందితుడిని కూడ అరెస్టు చేశారు. ఆతడి వద్ద ఉన్న రూ. 10 లక్షల విలువ చేసే హషీష్ అయిల్‌ను స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.హషీష్ అయిల్‌ను పట్టుకున్న కేసును ఏఈఎస్ కే. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు గాంధీ నాయక్, వీణారెడ్డి, చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, యాదయ్య, దీలిఫ్ కుమార్,కానిస్టేబుళ్లు అలీం, అహ్మతుల్లా ఖరీం, రామరావు నాయక్ , మోహన్, ఉమారాణి, వివేక్, సయ్యద్ మూజామిల్‌లు పట్టుకున్నారు.హషీష్ అయిల్‌ను పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం అభినందించారు.

# జాతీయ ఏకత్వానికి అంకితం.. పోలీస్ శాఖ రన్ ఫర్ యూనిట్ లో భాగస్వామ్యం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ ఆవరణంలో శుక్రవారం పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ, టుకె రన్ ను ప్రారంభించిన పోలీస్ శాఖ. ఈ సందర్భంగా డి.ఎస్.పి ప్రభాకర్ మాట్లాడుతూ... దేశ ఐక్యత కోసం రన్ ఫర్ యూనిటీ లో పాల్గొనడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ రన్ ఫర్ యూనిటీ నిర్వహించబడిందని ఆయన తెలిపారు. ప్రజల్లో ఐక్యత సహనత సోదర భావం పెంపొందించుకోవడమే అత్యవసరమని ఆయన తెలిపారు. ఈ రన్ లో విద్యార్థులు క్రీడాకారులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. పౌరులు అందరూ సరదాగా కాకుండా సమాజానికి ఆదర్శంగా ఈ రన్నులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సీఐ నరేష్, ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, మాణిక్ యాదవ్, స్థానిక నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నూతన దంపతులకు మంత్రి ఆశీస్సులు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లోని తాజా మాజీ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పట్లోళ్ల కేదార్నాథ్ పాటిల్ కూతురు నవ్య శ్రీ వివాహ వేడుక నల్లంపల్లి చౌరస్తా లో గల ఎస్ ఎస్ పాటిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో శు క్రవారంనాడు రంగ రంగ వైభవంగా యొక్క శుభకార్యం జరిగింది ఈ యొక్క శుభకార్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు.ఈయొక్క కార్యక్రమంలో డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, తాజా మాజీ జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, రాయికోడ్, మునిపల్లి, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సతీష్, శేషారెడ్డి, బాలకిషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, శశికాంత్ పాటిల్, బసవరాజ్ పాటిల్, విదర్శన్ రెడ్డి, ఏ ప్రభాకర్, జి విట్టల్, సతీష్ కుమార్, మహంకాళి, ఎం శివకుమార్ మక్సూద్ ప్రకాష్ నాగభూషణం పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం పోతులబొగుడ, చేవెళ్ల శివారు మధ్యలో గల కోదండరాం జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వట్టిపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు కొప్పుల లక్ష్మి శెషారెడ్డి హాజరై పూజా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్ యజమాని నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటి కార్యక్రమం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**




మండల కేంద్రమైన రాయికోడ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా ప్రజల మధ్య ఐకమత్యం, సౌభ్రాతృత్వం మరియు సామాజిక సమగ్రతను పెంపొందించే ఉద్దేశ్యంతో శుక్రవారం నాడు ఎస్సై చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఐక్యత కోసం పరుగు(రన్ ఫర్ యూనిటి) కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,పెద్దలు,యువకులు,పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు తదితరులు మార్కెట్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ఎంతో ఉత్సహంతో ఐకమత్యంగా పరుగు తీయడం జరిగింది.

## హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ను పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విధితమే. శుక్రవారం ఉదయం పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం హరీష్ రావును ఓదార్చి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సర్దార్ పటేల్ 150వ జయంతి

తూప్రాన్ :మేజర్ న్యూస్




తూప్రాన్ పట్టణంలో బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో నలంద కాలేజ్ విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో వీధులన్నీ మార్మోగించారు. ముందుగా పూలమాలవేసి నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తాటి విట్టల్, నరసింహ రెడ్డి, సిహెచ్ మల్లేష్ (స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్), యాదిగిరి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు రామునిగారి మహేష్ గౌడ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, టౌన్ జనరల్ సెక్రటరీ శరత్, మున్సిపల్ యువమోర్చా అధ్యక్షుడు నవీన్, రాకేష్, పసుల మహేష్, బూత్ అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ పటేల్ గారు భారతదేశ చరిత్రలో అపూర్వ నాయకుడు. ఆయన 562 సంస్థానాలను ఏకీకృతం చేసి దేశ సమగ్రతకు పునాది వేశారు అని అన్నారు.

# నిజాంపేటలో 2కె రన్ కార్యక్రమం




రామాయంపేట మేజర్ న్యూస్

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివాస్ సందర్భంగా 2కె రన్ కార్యక్రమంలో మండలంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఈ పరుగు పందెంలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందించామన్నారు. దేశంలో ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులతో పాటు బాధ్యతను కూడా గుర్తించాలనేదే పోలీస్ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, సునీత, రైటర్ రాజు,కానిస్టేబుల్ నవీన్, విజయ్,దయానంద్,అశోక్, హరీష్,కుమార్, ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న సర్గీయ ఇందిరాగాంధీ ని స్మరించుకోవడం గొప్ప విషయమని ఆమె దేశానికి చేసిన సేవలు గొప్పవని ఆమె ఆశ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మూట బాబు, వై వెంకటేశం, సుధాకర్,అంజిరెడ్డి, ఆంజనేయులు,భూమా గౌడ్, బన్నీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నందగోకుల్ లో పౌరహక్కుల దినోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని తాహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం, జోగిని వ్యవస్థ,రెండు గ్లాసుల పద్ధతి బాణామతి, మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కుల వివక్ష చూపినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి,గ్రామస్తులు అంది స్వామి, మ్యాదరినర్సింలు, శ్రీకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచ్చితంగా ఐడి కార్డులు టై బాల్ టూల్ పంపిణి

రామాయంపేట మేజర్ న్యూస్



రామాయంపేట మండలం లోని అక్కన్నపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ సాయి చందర్ గారు 90 మంది విద్యార్థులకు ఉచితంగా ఐడి కార్డ్ , టై , బెల్టులను తన సొంత నిధులతో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి , సమీప పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ , సి ఆర్ పి రవీందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## రక్తదాన శిబిరం...

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ఏక్త దివస్ సందర్భంగా శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.. రక్తదానం చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని సిఐ పేర్కొన్నారు.. రక్తదానం చేసిన వారందరికీ అల్లాదుర్గం సిఐ పేట ఎస్సై చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట అల్లాదుర్గం టేక్మాల్ రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్ రాజేష్ పోచయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి..

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్

ఉద్యోగ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో మదుపతి రుద్రమణి ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని మాట్లాడారు.. ఉపాధ్యాయ వృత్తి లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.. ఉద్యోగ విరమణ పొందిన రుద్రమనికి. ఎంఈఓ తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...



# మన ఐక్యతే దేశానికి బలం




## - సిఐ రంగ కృష్ణ

**తూప్రాన్:మేజర్ న్యూస్**

యువతను ఏకతాటిపైకి తెచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ చౌరస్తా నుంచి పోతరాజుపల్లి చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రంగ కృష్ణ మాట్లాడుతూ మన ఐక్యతే దేశానికి బలం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ హాజరై ప్రసంగిస్తూ అక్టోబర్ 31న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా యావత్ దేశంలో జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటారు అని అన్నారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ రోజు దాదాపు మూడు వందల మంది యువత తో 2 కే రన్ నిర్వహించి యువతను చైతన్య పరిచినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలను భారత ప్రభుత్వం 2014లో అధికారికంగా ప్రవేశపెట్టింది అని అన్నారు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని తమ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ ఐక్యతను, సమగ్రతను పెంపొందించడం మరియు దేశానికి పటేల్ చేసిన కృషిని గుర్తించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని భారతదేశ రాజకీయ ఏకీకరణలో పటేల్ చేసిన కృషిని గుర్తించడం, దేశ ఐక్యతను మరియు సమగ్రతను పెంపొందించడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎస్ ఐ శివానందం మాట్లాడుతూ యువతలో నిద్రాణమైన ఐక్యతను ప్రభావం చేయడానికి తూప్రాన్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్ పెట్టి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని మరియు నా తోటి మిత్రులలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కూడా కృషి చేస్తానని నేను గంభీరంగా అందరితో ప్రతిజ్ఞ చేయించి సన్మార్గంలో నడిచే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యువకులు సంతోష్ రెడ్డి, మహమ్మద్ హమ్మద్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్, వెంకటోల్ల శివకృష్ణ గౌడ్, గైనిభైటి భాస్కర్ గౌడ్, సతీష్ చారి, ఇమాంపూర్ బక్క నవీన్ గౌడ్, ధాతర్ పల్లి జయరాములు ముదిరాజు, బందెల నరేష్, పోతరాజుపల్లి ప్రముఖ గాయకుడు ముత్తిగల్ల డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం సామూహిక మరుగుదొడ్ల సముదాయం రూముల నిర్మాణం కొరకై ముగ్గు పోయుట కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్ పవన్,లు హాజరై ముగ్గు పోయించారు. అనంతరం ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఉసిరిని చెట్టును నాటారు.ఈ కార్యక్రమంలో టీపీ రవితేజ, కార్యదర్శులు నర్సింలు, ప్రశాంత్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, సిద్ద గౌడ్,గౌడ యువజన సంఘ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,బజార్ వినయ్ గౌడ్,బజార్ రంజిత్ గౌడ్, జేడీ చంద్రకాంత్ గౌడ్, బొప్పాపూర్ రాజు గౌడ్, బాగులు గౌడ్, వెంకట్ గౌడ్, ప్రణయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్పులు విడుదల చేయాలని

## ఎ. బి. వి. పి విద్యార్థుల భిక్షాటన..

**చేగుంట :మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్పులు, ఫీజు రీ యంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని మెదక్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం చేగుంటలో భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.బీ.వీ.పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పడ్డ 8500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న రూపాయి కూడా విడుదల చేయక విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేయడం సిగ్గు చేటని అన్నారు. అందరికీ నమస్తే అన్న చేసిన విద్యార్థులు తమ స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మాదిరిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను కలలో వాగ్దానం చేసిన ఉచితలను ఎలాగో అమలు చేయలేని ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి తెలంగాణ విద్యార్థుల భవితకు ఆధారమైన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రామకృష్ణ, శివ,శ్రావణ్,విక్రమ్,రాజేష్, హేమంత్, దేవేందర్, జశ్వంత్,సంపత్, శరన్ తదితరులు పాల్గొన్నారు.

# నేచురల్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన డిఎస్పి నరేందర్ గౌడ్

- ఆరోగ్యకరమైన ఆహారం, జ్యూస్‌ల ప్రాముఖ్యతను వివరించిన డీఎస్పీ.
- నిర్వాహకుడిని అభినందించిన సీఐ, ఎస్సై



**రామాయంపేట మేజర్ న్యూస్ ....**

రామాయంపేట పట్టణంలో, స్థానిక బస్టాండ్ ఎదురుగా శ్రీ సాయి మెడికల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నేచురల్ జ్యూస్ స్టాల్ ను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై బాలరాజు గౌరవ అతిథులుగా హాజరై స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామం ఎంత ముఖ్యమో, ఆరోగ్యకరమైన ఆహారం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. ఉదయం వ్యాయామం చేసిన తరువాత ఇలాంటి నాచురల్ జ్యూస్‌లను తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని తెలిపారు. రామాయంపేటలో ఇలాంటి ఆరోగ్యకరమైన జ్యూస్ స్టాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్టాల్ నిర్వాహకుడిని అభినందిస్తూ మాట్లాడిన సీఐ వెంకట రాజా గౌడ్, పట్టణ ప్రజల ఆరోగ్యానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్సై బాలరాజు ఈ వ్యాపారం రోజురోజుకూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బసన్నపల్లి మల్లేశం, జంగంపల్లి శంకర్ గౌడ్ తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

**చేగుంట:: మేజర్ న్యూస్::**



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల కురిసిన భారీ వర్షాలకు తడిసిన , మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని చేగుంట మండల రైతు సంఘం తహసిల్దార్ శివప్రసాద్ కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. సంఘం అధ్యక్షులు కాశ బోయిన భాస్కర్ నేతృత్వంలో రైతులు, సంఘం నాయకులు కలిసి రైతులు కష్టించి పండించిన పంటల వల్ల నష్టపోకుండా చూడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గత వర్షాల వల్ల అనేక విధాల నష్టపోయిన రైతులు తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించినప్పటికీ గత సంవత్సరం డబ్బులు ఇప్పటికి రైతులకు అందలేదని, ఈ సంవత్సరం కూడా బోనస్ ఇస్తారో లేదో వెంటనే ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు చెల్లించాల్సిన డబ్బుల్ని వెంటనే చెల్లించాలని వారు కోరారు. కొనుగోలు కేంద్రాలలో ఐదు కిలోల వరకు తరుగుతీస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులలో అధికారులు పర్యవేక్షిస్తూ రైతులకు సౌకర్యాలు కల్పిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మద్ది లక్ష్మి నర్సయ్య, రైతు నాయకులు వంజరి శ్రీనివాస్,మహేష్, దివాకర్, ఎర్ర యాదగిరి, నల్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవనంకు శంకుస్థాపన





**జహీరాబాద్, మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాల నిమిత్తం, ప్రతి మహిళల వివరాల నమోదు, బాలింతల నమోదు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆట పాటలతో బాగోగులు వారి సౌకర్యం గ్రామీణ ఓటరు నమోదు వివరాలు తదితర అంశాలపై అంగనవాడీ టీచర్లు తమ విధులలో నిర్వహిస్తారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నందున ప్రతి అంగనవాడీ సెంటర్ ల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు రూ.12 లక్షలతో మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో అంగనవాడీ భవనంకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. సంజీవరెడ్డి, కార్యదర్శి ఎ. నర్సింలు గ్రామస్థుల సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. గ్రామ అభివృద్ధి చిన్నారులకు ఆట పాటలతో విద్యకు ప్రోత్సాహం మొదటి అడుగని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ జయరాజు, ఇంజనీర్ అధికారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న, సంజీవ్, నవాబ్, అనిల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# హాలో మాల – చలో ఢిల్లీ...

## రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఈనెల 26 న జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం ఈ నెల 26 వ తేదీన తెలంగాణ ప్రాంతం మన దుబ్బాక నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని మాల మహానాడు పొలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ నరేష్ సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు మండల యాదగిరి మండల సుమన్ బుచ్చయ్య కూతురు కుమార్ జీడిపల్లి రమేష్ రావుల బాబు మండల శ్రీరాములు రామచంద్రం కూతురు చంద్రం గిరిపల్లి పృథ్వీరాజ్ నాయకులు మరియు అంబేద్కర్ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన దంపతులకు ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని జంబ్గి( కే) గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు బేలురీ బస్వరాజు రెడ్డి కూతురు వైష్ణవి వివాహం లింగంపల్లి లోని శ్వేత గార్డెన్ లో సాయివర్ధన్ రెడ్డి తో ఘనంగా జరిగింది ఈయొక్క శుభ కార్యానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జైపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,గ్రామా అధ్యక్షుడు రత్నారెడ్డి, గ్రామనికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను దీవించారు

## మీరు ఇష్టంగా ఆర్డర్ చేసే ఈ డిష్

## మీ కిడ్నీలను శాశ్వతంగా పాడుచేస్తుంది!

మనలో చాలామంది రెస్టారెంట్లలో లభించే చిల్లీ పొటాటోస్ తింటుంటారు. బంగాళాదుంపలతో అనేక వంటకాలు ఉన్నప్పటికీ, మిరప పొటాటోలు వాటి క్రంచీ, కారంగా ఉండే రుచి కారణంగా ప్రసిద్ధి సాధించాయి. మూత్రపిండాల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించేవారు ఈ రుచికరమైన వంటకం పెద్దగా హాని చేయదని భావిస్తారు. అయితే, ఈ మిరపకాయ బంగాళాదుంప వంటకాన్ని ప్రమాదకరం చేసేది మసాలాలు కాదు. దానిని తయారు చేయడానికి వాడే నూనె, ఉప్పు, స్టార్చ్, డీప్ ఫ్రై మొత్తం. ఇది ఒక సాధారణ వంటకాన్ని సోడియం అధికంగా ఉండే చిరుతిండిగా మారుస్తుంది.

చిల్లీ పొటాటో చూడటానికి రంగురంగులగా, తినడానికి రుచికరంగా ఉండవచ్చు. కానీ దానిని తయారు చేయడానికి ఉపయోగించే పదార్థాలు దీని ఆరోగ్య ప్రభావాలను మారుస్తాయి. బంగాళాదుంపలలో సహజంగా పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది సాధారణంగా ఆరోగ్యకర కిడ్నీల ద్వారా ఫిల్టర్ అవుతుంది. అయితే, మూత్రపిండాల పనితీరు బలహీనపడి సరిగ్గా ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల కండరాల బలహీనత లేక ప్రమాదకరమైన అధిక హృదయ స్పందన రేటు వస్తుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు నియంత్రణ లేకుండా మిరపకాయ బంగాళాదుంపలు తింటే పొటాషియం స్థాయిలు సురక్షితమైన పరిమితులు దాటి సులభంగా పెరుగుతాయి.

సాధారణంగా రెస్టారెంట్లలో తయారుచేసే చిల్లీ పొటాటోలను రెండుసార్లు నూనెలో వేయించి, వాటిని క్రిస్పీగా ఉంచుతారు. ఆపై నూనె ఆధారిత సాస్‌లలో ముంచి తింటారు. ఈ వంటకం అనవసరమైన కొవ్వును జోడిస్తుంది. ఇది వాపును ప్రోత్సహిస్తుంది. కిడ్నీలపైన అదనపు జీవక్రియ ఒత్తిడి కలిగిస్తుంది. ఇంట్లో ఈ వంటకాన్ని తయారుచేసేటప్పుడు కూడా ఎక్కువ నూనెలో వేయించడం ఇలాంటి ప్రభావాన్ని చూపుతుంది.

ఎక్కువ ఉప్పు, సాస్‌లు: చిల్లీ పొటాటో వంటకాల్లో సాధారణంగా సోయా సాస్, చిల్లీ సాస్, ఉప్పు ఉంటాయి. ఈ కలయిక చిల్లీ పొటాటో వంటకంలో చాలా సోడియం జోడిస్తుంది. అధిక సోడియం వినియోగం రక్తపోటును పెంచుతుంది. ఇప్పటికే ఉన్న మూత్రపిండాల వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుంది. దేహంలో సోడియం నిలుపుదల అనవసరమైన ద్రవ నిలుపుదలకు కారణమవుతుంది. ఇది కిడ్నీల పనితీరును మరింత ప్రభావితం చేస్తుంది.

సాస్‌లలో లభించే చక్కెర: అనేక ఇండో–చైనీస్ సాస్ బాటిళ్లలో కారం సమతుల్యం చేయటానికి చక్కెర ఉంటుంది. అప్పుడప్పుడు కొద్దిగా చక్కెర జోడించడం సరైనదే అయినప్పటికీ, తరచుగా ఉపయోగించడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి ప్రధాన కారణాలలో ఒకటైన డయాబెటిస్ ప్రమాదం పెరుగుతుంది.

